ప్రజాశక్తి

ఆదివారం 3 నవంబర్ 2024

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



'నూకసాని'కి 'బీద' ఆత్మీయ సన్మానం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవి చంద్రయాదవ్‌ను టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ భేటి అయ్యారు. మాగుంట లేవుట్‌లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన ఆయన అనేక అంశాలు చర్చించారు. ఇంటికి వచ్చిన బీద రవిచంద్ర, బీద జ్యోతి దంపతులు సన్మానించారు.

ఛైర్మన్ నూకసాని బాలాజీని సన్మానిస్తున్న బీద దంపతులు

ప్రజా సమస్యలు చర్చకు వచ్చేనా..!

నూతన ప్రభుత్వంలో తొలిసారిగా డిఆర్‌సి (జిల్లా సమీక్షా సమావేశం) నేడు జరగనుంది. న్యూ జెడ్‌పి సమావేశ మందిరంలో జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అధ్యక్షత జరగనుంది. కొంత కాలంగా మూలనపడ్డ ఈ సమావేశం మళ్లీ తిరిగి ప్రారంభమైంది. నూతన ప్రభుత్వంలో అధికార టిడిపి ప్రజా ప్రతినిధులే అధికంగా ఉన్నారు. ప్రజాసమస్యలు పరిష్కారం కోసం, ఈ సమావేశంలో చర్చిస్తారా ? తూతూ మంత్రంగా జరుగుతుందా చూడాలి. ఉచిత ఇసుక, మద్యం పాలసీ, ఇరిగేషన్ ప్రాజెక్టులు, వ్యవసాయం తదితర రంగాలకు సంబంధించి సమావేశంలో చర్చకు రానున్నాయి. ప్రతిపక్షపాత్ర నామమాత్రం కావడంతో ప్రజా సమస్యలు చర్చిస్తారా లేదా చూడాలి..

-సాగునీటి ప్రాజెక్టులు,ఉచిత ఇసుక

-నేడు డిఆర్‌సి సమావేశం

-అధికారపక్షానిదే హవా

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

జిల్లా సమీక్షా సమావేశం (డిఆర్‌సి) సమావేశం నేడు మధ్యాహ్నం 3 గంటలకు జరగనుంది. జిల్లాలో నూతన ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు గడిచింది. ప్రభుత్వం అనేక పథకాలు తీసుకొచ్చింది. నూతన మద్యం, ఇసుక పాలసీ అమలు తీరు ఇలా ఉంది. ప్రజలకు అందుబాటులో ఉందా,? ఏమైనా సమస్యలున్నాయా ? చర్చకు రానుంది. ఇసుక పాలసీ ఉచిత ఇసుక ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. తొలుత కొంత గందరగోళం నెలకొంది. అధికారపార్టీకి చెందిన కొందరు వ్యక్తులు ప్రమేయంతో పథకం పక్కదారి పడుతుందనే ప్రచారం సాగుతోంది. ప్రభుత్వ విధానం బాగున్నా అమలు విషయంలో కొంత సమస్యలున్నాయి. మద్యం పాలసీ విషయంలోనూ కొంత గందరగోళం ఉంది. జనావాసాలు, జాతీయ రహదారి పక్కన మద్యం షాపులు వద్దంటూ ప్రజలు ఆందోళన చేస్తున్నారు. ఇందులోనూ అధికారపార్టీనేతల ప్రమేయం ఉందనే ప్రచారం సాగుతోంది. సోమశిల ప్రాజెక్టు మరమ్మతుల విషయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఇంకా అమలు జరగలేదు. అప్రాన్ నిర్మాణం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు హామీ ఇచ్చారు. అక్టోబర్‌లోనే పనులు పూర్తి చేస్తామని ప్రకటించారు. ఇప్పటి వరకు ఒక్క అడుగు ముందుకుపడలేదు. దీనిపై ప్రభుత్వం ఏం చేసిందో తెలియాల్సి ఉంది. రబీ పంటకు నీరు విడుదల, కాలువ మరమ్మతులు చర్చకు రానుంది. ఇప్పటికే సోమశిల నుంచి కాలువలకు నీరు విడుదల చేశారు. రానున్న కాలంలో ప్రాజెక్టులోకి నీరు ఎంత వస్తుంది, ఎలా పంపిణీ చేయాలి, అనే విషయంపై ఐఎబిలో చర్చించాల్సి ఉంది. ఈ అంశం చర్చకు వస్తుందా లేదా చూడాలి. నూతన ప్రభుత్వంలో

పారిశ్రామీ కరణ విషయంలో కొంత ముందర పడనుంది. ఇటీవల కిసాన్ సెజ్‌లో ప్రాజెక్టుల ఏర్పాటు, కృష్ణపట్నం పోర్టులో కంటైనర్ టెర్మినల్ పున:నిర్మాణం, అక్కడ కార్మికుల సమస్యలు చర్చకు వస్తాయా లేదా చూడాలి. నగరంలోని రైస్ మిల్లులను కిసాన్ సెజ్ ప్రాంతానికి తరలించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. దగదర్తి విమానాశ్రయం కొలిక్కి రాలేదు. భూసేకరణ పూర్తి చేసినా ఇదిగో, అదిగో అంటూ కాలం గడుపుతున్నారు. కావలి వద్ద భారీ పరిశ్రమ ఏర్పాటుకు భూసేకరణ చేస్తున్నారు. పరిశ్రమ వస్తుందా లేదా అనుమానమే.అనేక ప్రజా సమస్యలున్నాయి. ప్రతిపక్ష పాత్ర నామ మాత్రంగానే ఉండగా, అధికార పక్ష ప్రజాప్రతినిధులు సమస్యలను చర్చకు తీసుకువస్తారా లేదా చూడాలి.

నేడు డిఆర్‌సి మీటింగ్

డిఆర్‌సి సమావేశం నేడు జరగనుంది. అనేక అంశాలు అజెండాలో చేర్చారు. మెడికల్ అండ్ హెల్త్, విద్య, మహిళ, శిశుసంక్షేమం, డిఆర్‌డిఎ, డ్వామా, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్, వాటర్ స్కీమ్, హౌసింగ్, పరిశ్రమలు, విద్యుత్, అగ్రికల్చర్, అనేక అంశాలు అజెండాల్లో చేర్చారు. ఏయే అంశాలు చర్చకు వస్తాయో చూడాలి.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

ఇళ్లు త్వరగా పూర్తి చేయాలి

హౌసింగ్ డిఎం

ప్రజాశక్తి-అల్లూరు :జిల్లాలో నిర్మాణంలోని ఇళ్లను త్వరగా పూర్తి చేయాలని హౌసింగ్ డిఎం టి. వేణుగోపాల్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన అల్లూరు మండలం, నార్త్ ఆములూరు పంచాయతీ పరిధిలోని పలు కాలనీలను పరిశీలించారు. లబ్ధిదారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. లబ్ధిదారులను విచారించి, ఇసుక, కమ్మి, సిమెంట్ రుణాలు, ఎలా అందుతున్నాయనే విషయాలు అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు నూతన నిర్మాణాలకు వేగవంతం చేయడానికి ఎఇలు ప్రయత్నం చేయాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడా నిర్లక్ష్యం వహించకుండా, లక్ష్యాలు పూర్తి చేయాలన్నారు. ఆయన వెంట ఇఇ ఎస్.మాధవరావు, డిఇఇ సిహెచ్ శ్రీనివాసరావు, అల్లూరు ఎంపిడిఒ రజనీకాంత్, అల్లూరు నగర కమిషనర్ ఉమామహేశ్వరరావు, హౌసింగ్ ఎఇ సిహెచ్ వెంకటేశ్వర్లు, తదితరులున్నారు.

ట్రూ అప్ ఛార్జీలను ప్రభుత్వమే భరించాలి : సిపిఎం

ప్రజాశక్తి-నెల్లూరు

ట్రూ అప్ ఛార్జీల పేరుతో ప్రజలపై విద్యుత్ భారాలు మోపడమే గాక, నివాసముంటున్న ఇళ్లకూ స్మార్ట్ మీటర్లు బిగించడం అన్యాయమని, ట్రూ ఆఫ్ చార్జీలను ప్రభుత్వమే భరించాలని సిపిఎం రూరల్ మండల కమిటీ డిమాండ్ చేసింది. శనివారం సిపిఎం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని సౌత్ మోపూరు సబ్ స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించి అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నాలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు, మండల కార్యదర్శి పూడిపర్తి జనార్ధన్ మాట్లాడారు. అసలే నిత్యావసర సరుకుల ధరలు, పెట్రోలు డీజిల్ ధరలు పెరిగిపోయిన తరుణంలో ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ఛార్జీలను రాష్ట్ర ప్రభుత్వమే భరించాలన్నారు. స్మార్ట్ మీటర్లు పెట్టే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. గతంలో వైఎస్ఆర్ ప్రభుత్వం రైతుల వ్యవసాయ పంపుసెట్లకు ఇచ్చే విద్యుత్‌ను 9 గంటల నుంచి ఏడు గంటలకు కుదించారని, ప్రస్తుత ప్రభుత్వం కూడా 9 గంటల విద్యుత్తు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిపిఎం నెల్లూరు మండల కమిటీ సభ్యులు. ఎంవి రమణ , శ్రీపతి వెంకయ్య, జానా లక్ష్మీ ప్రసాదు, బాలు ఆదిశేషయ్య, పాదర్తి మస్తానయ్య, పర్చూరు ప్రభాకర్, మరిమేసి కామాక్ష య్య, శ్రీపతి దయాకర్, పేరత్తూరు నాగరాజు, పాదర్తి మస్తాన్, పాదర్తి మల్లికార్జున , పోలేపల్లి పెంచలయ్య పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న నాయకులు

విఆర్‌ఎల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-కందుకూరు : గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 4న కలెక్టరేట్ వద్ద ధర్నా జరుగుతుందని కందుకూరు మండలంలోని వీఆర్‌ఏలు అందరూ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని మండల విఆర్‌ఎల అధ్యక్ష కార్యదర్శులు జి రమేష్, జె రాములు తెలిపారు. ఈ మేరకు వారు శనివారం కందుకూరు తహశీల్దార్‌కు జి రమేష్ ,జె రాములు, విఆర్‌ఎల సంఘం గౌర వాధ్యక్షులు ఎస్ఎ గౌస్ (సిఐటియు) శనివారం వినతి పత్రం అందజేశారు. విఆర్‌ఎలకు పే స్కేల్ వర్తింప చేయాలి, నిబంధనలకు విరుద్ధంగా వీఆర్‌ఏల చేత చేపిస్తున్న నైట్ వాచ్మెన్, ఇసుక డ్యూటీలు రద్దు చేయాలన్నారు

'సూపర్‌సిక్స్' అమలులో ప్రభుత్వం విఫలం : కాకాణి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :ఉచిత గ్యాస్ సిలిండర్ల అమలు విషయంలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ కాస్తా.. సూపర్ ఫ్లాఫ్‌గా మారిందని వైసిపి జిల్లా అధ్యక్షుడు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో కోటి 47 లక్షల రేషన్ కార్డులుంటే వాటిలో అరకోటి మందికి మొండిచేయి చూపుతూ పథకాన్ని ఎగ్గొట్టారని, మరోవైపు మిగిలిన వారు కూడా తొలుత డబ్బులు చెల్లించి గ్యాస్ కొనుగోలు చేస్తే, తర్వాత అకౌంట్లో వేయడం ప్రజలను మోసం చేయడమేనని ధ్వజమెత్తారు. కూటమి పార్టీల్లో ఉన్న నేతల అవలక్షణాల గురించి సంస్కారం వీడి తాము మాట్లాడాల్సి వస్తే వారంతా తల ఎక్కడ పెట్టుకోవాలో తెలియక, తట్టుకోలేక అల్లాడాల్సిన దుస్థితి దాపురిస్తుందన్నారు. ఈ మేరకు రాజకీయ విమర్శలు చేసేటప్పుడు కాస్తా ముందూ, వెనుక వారి కుటుంబాల గురించి ఆలోచించుకుంటే బాగుంటుదని సిఎం, డిప్యూటీ సిఎంలకు కాకాణి గోవర్ధన్‌రెడ్డి హితవు చెప్పారు. రాజకీయాల్లో ఉన్నాం కదా అని ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తూ, మా పార్టీ అధినేత వైఎస్ జగన్, ఆయన వ్యక్తిగత, కుటుంబ వ్యవహారాలపై పిచ్చి విమర్శలు తగవని, ఇక నుంచి మాట్లాడే ముందు ఒళ్లు దగ్గర పెట్టుకోవాలని.. లేకపోతే ప్రజల్లో తలెత్తుకుని తిరిగే అవకాశం లేకుండా తాము కూడా మాట్లాడాల్సి వస్తుందని హెచ్చరించారు. రెండేళ్ల క్రితం విజయమ్మ ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైతే, అందులో కుట్ర కోణం ఉందని టీడీపీ అఫిషియల్ సోషల్ మీడియా దుష్ప్రచారం చేయడం సిగ్గు చేటని మండిపడ్డారు. కూటమి పార్టీల నేతలు సంస్కారం తప్పి విమర్శలు చేస్తే, వాటికి తాము చేసే ప్రతివిమర్శలకు సమాధానం ఇచ్చుకోవాల్సి వస్తుందనే విషయాన్ని గ్రహించాలని స్పష్టం చేశారు.చంద్రబాబు సహవాసంతో పవన్‌కళ్యాణ్ కూడా గతి తప్పి మాట్లాడుతున్నారన్న మాజీ మంత్రి, షర్మిలకు భద్రత కల్పించాల్సిన అవసరం ఆయనకు ఏముందని ప్రశ్నించారు. పవన్ కుటుంబం నుంచి గతంలో రోడ్డెక్కిన ఒక ఆడబిడ్డ, తనకు ఫ్యామిలీ నుంచి ప్రాణహాని ఉందంటూ బహిరంగంగా ప్రకటించిన విషయాన్ని గుర్తు చేసిన ఆయన, ఈ మాటలు మీకెంత బాధ కలిగిస్తాయో.. ఎదుటివారికీ అలాగే ఉంటుందన్న విషయం మరవొద్దని చెప్పారు.

మాట్లాడుతున్న 'కాకాణి'

టిటిడి ఛైర్మన్‌ను కలిసిన ఇంటూరి రాజేష్

ప్రజాశక్తి-కందుకూరు

టిటిడి ఛైర్మన్‌గా నియమితులైన బొల్లినేని రాజగోపాల్ నాయుడును హైదరాబాద్‌లోని వారి ఆఫీసులో టిడిపి నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

ఆయిల్ ఫ్యాక్టరీలో ప్రమాదం

ప్రజాశక్తి-ముత్తుకూరు : మండలంలోని పంటపాళెంలోని అదాని ఆయిల్ కంపెనీలో అగ్ని ప్రమాదం జరిగింది. శనివారం అదాని యూనిట్ -1లో బాయిలర్ మెయింటనెన్స్ పనుల్లో బాగంగా బాయిలర్‌ను ఒపెన్ చేశారు. ఒక్కసారిగా దట్టమైన పొగ రావడంతో అక్కడ పనిచేసే కార్మికులు తీవ్ర భయాందోళనలు గురయ్యారు. ఇటీవల ఈ ప్రాంతంలో భారీ అగ్నిప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలిసిన వెంటనే ఫ్యాకర్టీ సేఫ్టీ సిబ్బంది చర్యలు తీసుకున్నారు. ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగలేదని తెలిసింది. యజమానులు కార్మికుల భద్రతను దృష్టిలో పెట్టుకొని రక్షణ ఏర్పాట్లు చేయాలని కార్మికులు కోరారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-కందుకూరు

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరిం చాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ కందుకూరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు శనివారం ర్యాలీ నిర్వహిం చారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మెండా. శ్రీహర్ష, మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న రూ. కోట్ల విద్య దీవెన - వసతి దీవెన, వెంటనే విడుదల చేయాలన్నారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలన్నారు. పట్టణ కమిటీ సభ్యులు బడుగుఆకాశ్, దార రాము, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

అన్న ప్రసాద వితరణ

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో కార్తీకమాస ప్రారంభం రోజు శనివారం మాల ధారణ భక్తులకు శ్రీ అయ్యప్ప స్వామి సేవా సంఘం ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ ప్రారంభించారు. తొలుత పూజా కార్యక్రమం నిర్వహించి మాల ధారణ స్వాములకు అన్న ప్రసాద వినియోగం చేశారు. మొదటి రోజు అన్న ప్రసాద వినియోగ కార్యక్రమంలో శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. స్థల దాతలు మందలపువారి కుటుంబ సభ్యులు మాజీ మున్సిపల్ చైర్మన్ దివి లింగయ్య నాయుడు, పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కే .ఎస్ .వెంకటేశ్వర్లు(గురుస్వామి) ఇస్కాల.వెంకట నరసింహ నల్లబోతుల.మురళి, మాదాలవెంకటేశ్వర్లు, కాటా.చెంచురామయ్య, డి.శ్రీనివాసులు, ఉన్నం వీరాస్వామి, విరాజారెడ్డి, ఆర్యవైశ్య మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు ఉన్నారు.

శేషజీవితం ఆనందంగా గడపాలి :ఎస్‌పి

ప్రజాశక్తి-నెల్లూరు

సుదీర్ఘకాలం పోలీసు శాఖలోవిధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేస్తున్న ఎఆర్‌ఎస్ఐ ఎస్‌కె ఇమామ్ సాహెబ్ మిగిలిన శేష జీవితం ఆరోగ్యంతో, కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఎస్‌పి జి.కృష్ణకాంత్ ఆకాంక్షించారు. శనివారం నగరంలోని ఎస్‌పి కార్యాలయంలో ఉద్యోగ విరమణ చేస్తున్న ఎఆర్‌ఎస్ఐ ఎస్‌కె.ఇమామ్ సాహెబ్‌కు ఆత్మీయ వీడ్కోలు నిర్వహించారు. ఎస్‌పి ఎఆర్‌ఎస్ఐను శాలువాతో కప్పి, పూలమాలలు వేసిస న్మానించి జ్ఞాపికలను అందజేశారు. అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్. సౌజన్య , డిఎస్‌పి ఎఆర్ వెంకటేశ్వర రావు, ఎఒ చంద్రమౌళి, వెల్ఫేర్ ఆర్ఐ రాజారావు, ఎస్‌బి సిఐ-2 బి.శీనివాసరెడ్డి, జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం ప్రసాద్, ఆర్ఎస్ఐ నజీర్ బాషా ఉన్నారు.

4న పెన్షనర్ల అసోసియేషన్ సమావేశం

ప్రజాశక్తి -నెల్లూరు

స్థానిక భక్తవత్సలనగర్ ప్రాంతంలోని పెన్షనర్స్ సంక్షేమ భవనంలో 4వ తేదిన ఉదయం 9 గంటలకు రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్స్ అసోసియేషన్ కార్యవర్గ, సర్వసభ్యసమావేశం నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్‌పివిఎన్ మూర్తి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశం అనంతరం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహిస్తామన్నారు. డాక్టరు అగర్వాల్ కంటి వైద్యశాల డాక్టర్లు పాల్గొని పరీక్షలు నిర్వహిస్తారన్నారు.

ఉద్యోగాలకు 'ప్రకాశం' విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-కందుకూరు : ఎల్ అండ్ టి అనుబంధ సంస్థ సర్వే అండ్ కనస్ట్రక్షన్స్ ప్రైవేట్ (ఎస్‌డివివియల్)లిమిటెడ్ శనివారం ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో ఎనిమిది మంది విద్యార్థులు డిజైన్ ఇంజినీర్లుగా ఎంపికయ్యారని టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కె. విజయ్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. అందరూ 3 లక్షలకు పైగా వార్షిక వేతనాలకు అర్హత సాధించారన్నారు. సివిల్ బ్రాంచ్ కు చెందిన విద్యార్థులు ఏడుగురు ఎంపికై ప్రకాశంలో ఆ బ్రాంచీ సమర్థతను చాటారని సివిల్ హెచ్.ఓ.డి డాక్టర్ రాఘవ శర్మ, వి.శ్రీనివాస్ రెడ్డి హర్ష వ్యక్తం చేశారు. సివిల్ కంపెనీ అయినా తమ విద్యార్థి ఒకరు ఎంపిక కావడం సంతోషంగా ఉందని మెకానికల్ హెచ్.ఓ.డి డాక్టర్ పున్నారావు, కే.కోటయ్య పేర్కొన్నారు. కార్పొరేట్ రంగంలో ఉద్యోగ సంక్షోభం ఉన్న తమ విద్యార్థులు అందివస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం కళాశాల నిర్వహణ, ప్రణాళికలే మూల కారణమని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య హర్ష వ్యక్తం చేశారు. కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థులైన భావవ్యక్తీకరణ, సాంకేతిక పరిజ్ఞానం పటిష్టంగా ఉన్నాయని ప్రశంసించారు.

సిపిఎం రూరల్ మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-నెల్లూరు :సిపిఎం రూరల్ నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ 31వ డివిజన్ టైలర్స్ కాలనీ ప్రాంతంలో స్థానిక సిపిఎం శాఖ సభ్యులు ఇంటింటికి తిరిగి మహాసభ, కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం రూరల్ కార్యదర్శివర్గ సభ్యులు కొండా ప్రసాద్ మాట్లాడుతూ నవంబర్ 18, 19 తేదీల్లో సిపిఎం రూరల్ మహాసభలు 17వ డివిజన్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 19న మధ్యాహ్నం 3 గంటలకు అపోలో సెంటర్ నుంచి ముత్తుకూరు గేట్ సెంటర్ వరకు మహా ప్రదర్శన ఉంటుం దన్నారు. ముత్తుకూరు గేట్ సెంటర్లో బహిరంగ సభ నిర్వహి స్తున్నట్లు తెలిపారు.జయప్రదం చేయాలన్నారు. సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు బి నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ 18 19 తేదీల్లో జరిగే రూరల్ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు ఎస్కే ఖలీల్ 31 డివిజన్ శాఖ కార్యదర్శి మల్లా సుధాకర్ పార్టీ సభ్యులు జబ్బర్ మా బాషా తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

ఇళ్ల రిజిస్ట్రేషన్ పట్టాలు కోరుతూ

4న సిపిఎం ఆధ్వర్యాన నిరసనలు

ప్రజాశక్తి-నెల్లూరు : వెంకటేశ్వరపురం సెంటర్లో 53,54 డివిజన్ ప్రాంతంలో 60 ఏళ్లుపైబడి నివాసముంటున్న ప్రతి ఇంటి స్థలానికి రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ స్థానికుల సహాయంతో నిరసన చేపడుతున్నట్లు సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు తెలిపారు. వెంకటేశ్వరపురంలో జరిగే ఈ నిరసన, ధర్నాను జయప్రదం చేయమని కోరుతూ సిపిఎం 53వ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో కరపత్రాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, నగర కమిటీ సభ్యులు మూలం ప్రసాద్, సిపిఎం 53వ డివిజన్ శాఖ కార్యదర్శి గడ్డం శ్రీనివాసులు రెడ్డి మాట్లాడారు. సిటీ నియోజకవర్గ పరిధిలోని 53, 54 డివిజన్ల పరిధిలో గల వెంకటేశ్వరపురం మొదలగు ప్రాంతాలు 60 ఏళ్ల కిందట ఏర్పడ్డాయన్నారు. 15 వేల కుటుంబాలు ప్రస్తుతం ఉన్నాయన్నారు. అదనంగా మరో 15 వేలకు పైగా జగనన్న ఇల్లు, టిడ్కో గహాలు మనుగ డలోకి రాబోతున్నాయన్నారు. ఆయా ఇళ్లకు రిజిస్ట్రేషన్ సౌకర్యం లేకపోవడం స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారన్నారు.కొత్తగా ఇల్లు నిర్మించుకునే సందర్భంలో రూ. లక్షల ఫీజులు,చలానాలు కార్పొరేషన్ కు చెల్లిస్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో రిజిస్ట్రేషన్ పట్టాలు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిపిఎం నగర కమిటీ సభ్యులు బిపి నరసింహ, నాయకులు మణి, రవి, సుబ్రహ్మణ్యం ఉన్నారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

జిజిహెచ్‌లో వైద్యులు స్పందించలేదు..

ప్రజాశక్తి-నెల్లూరు :తన తల్లి తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతుంటే వైద్యచికిత్సల నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తీసుకొచ్చి చేర్చితే అక్కడ విధి నిర్వహణలో ఉన్న వైద్యులు, సిబ్బంది సకాలంలో స్పందించకపోవడం వల్లనే తన తల్లి మృతి చెందిందని, ఎంతో పవిత్రమైన వృత్తిలో ఉంటూ రోగులకు చికిత్సలు అందజేయకుండా నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తూ తమపై బెదిరింపు చర్యలకు పాల్పడిన వైద్యుడిపై కలెక్టర్ విచరణ చేపట్టి చర్యలు తీసుకోవాలని బాధితుడు రాచూరి శేషవరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు రాచూరి శేషవరావు తన కుటుంబ సభ్యులతో కలిసి తన తల్లి అయిన రాచూరి లక్ష్మి (52) మరణానికి కారణమైన డాక్టరు, సిబ్బందిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ దర్గామిట్ట పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం రాచూరి శేషవరావు మీడియాతో మాట్లాడారు. తారె భగత్‌సింగ్ కాలనీలో నివాసం ఉంటున్నానని,అనారోగ్యానికి గురైన ఈ నెల 29వ తేదిన రాత్రి 9.30 గంటలకు జిజిహెచ్‌లోని అత్యవసర విభాగంలో చేర్పించామన్నారు. కేవలం సెలైన్ మాత్రమే పెట్టారే తప్ప మరే ఇతర వైద్యపరీక్షలు నిర్వహించలేదన్నారు. రక్త పరీక్షలు చేసిన దానిని ఎవ్వరూ పరిశీలించలేదన్నారు. రెండు రోజులు వరకు తీవ్రమైన అనారోగ్యంతో (కడుపు నొప్పి, ఆయాసం) బాధపడుతుంటే డ్యూఇటీలో ఉనన వైద్యుడిని ప్రశ్నించగా సమాధానం చెప్పకుండా బెదిరింపు చర్యలకు పాల్పడ్డారన్నారు. వైద్యులు సకాలంలో స్పందించి ఉంటే తన తల్లి బతికేదని కన్నీటిపర్యంతమయ్యాడు. సింహపురి చైతన్య వేదిక నాయకులు బాబిభగత్, అమృతలు మాట్లాడారు. వైద్యుల నిర్లక్ష్యంపై కలెక్టర్ స్పందించి రోగిపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్యుడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రహదారుల అభివృద్ధితో గ్రామాలకు మహర్దశ

ప్రజాశక్తి - లింగసముద్రం

రహదారుల అభివద్ధితోనే గ్రామాల అభివద్ధి ముడిపడి ఉందని అందుకు అనుగుణంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టారని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరావు పేర్కొన్నారు. శనివారం మేదరమెట్ల పాలెం పంచాయతీలోని బస్సు షెల్టర్ వద్ద నుంచి పెదపవని గ్రామానికి వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు మరమ్మతులకు ఎంఎల్ఎ శంకుస్థాపన చేశారు. ఆ రోడ్డు మరమ్మతులకు రూ. ఎంఎల్ఎ చొరవ చూపి రూ. 18 లక్షల నిధులు మంజూరు చేయించారు.తొలుత గ్రామంలోకి వచ్చిన ఎంఎల్ఎకు మేదరమిట్లపాలెం గ్రామస్తులు, టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. ఎంఎల్ఎ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయ కత్వంలో రాష్ట్ర అభివద్ధి చెందుతుందన్నారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు కూరపాటి విజయ భాస్కర్, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకష్ణ ప్రసాద్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చక్రధర్,గ్రామ సర్పంచ్ కూరపాటి మాధవి, విశ్వనాధపురం సర్పంచి బొల్లినేని నాగేశ్వరరావు,పార్టీ నాయకులు కూరపాటి శ్రీనివాసులు,మండల తెలుగు యువత అధ్యక్షులు అడపా రంగయ్య,షేక్ నాయబ్ రసూల్, పెదపవని టిడిపి అధ్యక్షులు గొర్రెపాటి సాంబయ్య , కశినేని నాగేశ్వరరావు, వేణుగోపాల స్వామి దేవాలయం చైర్మన్ ముత్తినేని వెంకటేశ్వర్లు,షేక్ రఫీ,సోంపల్లి మనోహర్ ఉన్నారు.

శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఎ ఇంటూరి

విద్యార్థులకు 'కెవైసి' అవస్థలు

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు యూనియన్ బ్యాంక్ రెండో బ్రాంచ్ వద్ద ఆధార్ ఈకెవైసి కోసం విద్యార్థులు బారులు తీరారు. కందుకూరులో ఎక్కడా కెవైసి చేసేవారులేరు.దాంతో విద్యార్థులు యూనియన్ బ్యాంక్ వద్దకి పరుగులు తీస్తున్నారు. 50 మంది కన్నా ఎక్కువ చేయలేము.. అని యూనియన్ బ్యాంక్ ఆధార్ సెంటర్ ఆపరేటర్ చెబుతున్నారు. .కందుకూరు సచివాలయంలో ఆధార్ సెంటర్లు ఉన్నా పనిచేయకుండా తన వద్దకు పంపిస్తున్నారని .యూనియన్ బ్యాంక్ తమ ఇబ్బందులు అధికారులు పట్టించుకోవట్లేదని విద్యార్థులు ,తల్లిదండ్రులు ఆందోళ వ్యక్తం చేస్తున్నారు. సచివాలయం సిబ్బందితో సక్రమంగాపని చేపించాలని మున్సిపల్ కమిషనర్‌ను విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు. త్వరలో జెఈఈ మెయిన్స్ ఎగ్జామ్ ఉన్నందున ప్రతి విద్యార్థి ఈకెవైసి తప్పనిసరి అని చెప్పగా ఏ ఒక్క సచివాలయ ఆధార్ సెంటర్లో సచివాలయం సిబ్బంది చేయట్లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

విఓఎలకు శిక్షణ

ప్రజాశక్తి -గుడ్లూరు మండల పరిషత్ కార్యక్రమంలో ఎంపిడిఒ వై వెంకటేశ్వర్లు అధ్యక్షతన ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఉల్లాసన కార్యక్రమంపై స్వయం సహాయక మహిళ సంఘాలకు అవగాహన కల్పించేందుకు వీలుగా మండలంలో ఉన్న 60 మంది విఓఎలకు శిక్షణ తరగతులు శనివారం నిర్వహించారు చిన్నబాబు, ఐ సి డి ఎస్ సిడిపిఒ అరుణ అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

విరాళం అందజేత

ప్రజాశక్తి - గుడ్లూరు రూరల్ :గుడ్లూరు మండలం చెమిడిదపాడు గ్రామ బస్టాండు వద్ద నిర్మాణం లో ఉన్న పంచముఖ ప్రసన్న అంజనేయ స్వామి ఆలయం నిర్మాణం కోసం మండలంలోని కొత్తపేట గ్రామానికీ చెందిన రాయళ్ల సురేష్ దంపతులు, వారి కుమారుడు ఈశ్వర్ చరణ్ రూ. 10,116 విరాళం అందజేశారు. ఈ మొత్తాన్ని ట్రస్ట్ అధ్యక్షుడు ఆలూరి వెంకట హనుమంతరావు కు ఫోన్ పే ద్వారా పంపించారు.వారికి ట్రస్ట్ తరపున హనుమంతరావు కతజ్ఞతలు తెలిపారు.

'ఇంటూరి'తో హోటల్స్ అసోసియేషన్ సభ్యులు భేటి

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో పట్టణంలోని హొటల్స్ అసోసియేషన్ సభ్యులు ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరా వును శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. అసోసియేషన్ సభ్యులు ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరావును శాలువాతో సత్కరించారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు , కందుకూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలో సాగు నీటి వినియోగదారుల సంఘాలకు ఎన్నికలు నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ 10న నోటిఫికేషన్ జారీ చేసిన నేపథ్యంలో కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో సాగునీటి సంఘాల ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ నిర్వహించారు. శనివారం నిర్వహించిన ఈ శిక్షణలో జిల్లా నీటిపారుదల శాఖ సూపరిండెంట్ ఇంజినీర్ దేశనాయక్, సోమశిల ప్రాజెక్ట్ సూపరింటెండెంట్ ఇంజినీర్ వెంకట రమణారెడ్డి పాల్గొన్నారు. జిల్లా నీటిపారుదల శాఖ సూపరింటెండెంట్ ఇంజినీర్లు మాట్లాడుతూ జిల్లాలో 490 నీటి వినియోగదారుల సంఘాల అధ్యక్షులకు ,8 డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులకులకు, 7 ప్రాజెక్టు కమిటీ చైర్మన్ లకు ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. నవంబర్ 20వ తేదీన నోటిఫికేషన్ జారీ చేస్తారన్నారు. ఎన్నికలు 21 నుండి 23 వరకు మూడు రోజులపాటు జరుగుతాయన్నారు.సబ్ కలెక్టర్ పూజ , నెల్లూరు రెవిన్యూ డివిజన్ అధికారి అనూష, కావలి రెవెన్యూ డివిజనల్ అధికారి వంశీకష్ణ పాల్గొన్నారు.

కొబ్బరికాయ కొడుతున్న ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి

గుంతలు లేని రోడ్లే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి-కావలి : గుంతలు లేని రోడ్లు కూటమి ప్రభుత్వ లక్ష్యమని కావలి ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన గుంతల రహిత ఏపి కార్యక్రమంలో భాగంగా శనివారం కావలి మున్సిపాలిటీ పరిధిలోని బుడంగుంటలో రోడ్ల మరమ్మతుల కార్యక్రమాన్ని ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి ప్రారంభించారు. వార్డుకు విచ్చేసిన ఎంఎల్ఎకు స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. ముందుగా నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని గ్రామదేవత అంకమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందన్నారు. జగన్ పాలనలో ఆంధ్రప్రదేశ్ విధ్వంసానికి చిరునామా కాగా, ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అభివృద్ధికి చిరునామాగా ముందుకెళ్తోందన్నారు. ఐదేళ్ల అరాచకాలతో రాష్ట్రంలో విధ్వంసక పాలన నడిపిందన్నారు. రాష్ట్రంలో ఇప్పుడు అభివృద్ధి, సంక్షేమం గురించి మాత్రమే మాట్లాడుకుంటున్నారని తెలిపారు. గత ఐదేళ్ల రోడ్లను నిర్వీర్యం చేశారని, తట్టెడు మట్టి వేసి గుంతలు పూడ్చకపోవడం వల్ల అనేకమంది ప్రాణాలను బలిగొన్నారని తెలిపారు. అభివృద్ధి చేస్తారన్న నమ్మకంతో ప్రజలు సంకీర్ణ ప్రభుత్వానికి పట్టం కట్టారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రోడ్ల మరమ్మతులకు రాష్ట్ర వ్యాప్తంగా రూ.826కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ సంబంధించి గ్రామాలన అనుసంధానం చేసే అంతర్గత రోడ్ల మరమ్మతులు పూర్తి చేస్తామని, వర్షాకాలం పూర్తయిన తర్వాత పూర్తిస్థాయిలో రోడ్ల విస్తరణ జరుగుతుందన్నారు. దీపావళి కానుకగా దీపం -2 పథకం కింద మూడు ఉచిత సిలిండర్లు ఇవ్వడం జరిగిందని, నేడు గుంతలు రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం చేపట్టి గుంతలను పూడ్చటం జరుగుతుందని తెలిపారు. సోమశిల నుండి కావలి కాలువ కొన్నిటిని విడుదల చేశామని, అన్ని చెరువులు జల కలను సంతరించుకున్నాయన్నారు. నిర్యంగా ప్రతిఒక్కరూ పంటలు వేసుకోవచ్చని, ఆయకట్టులోని చిట్ట చివరి ఎకరా వరకు నీటిని అందించే బాధ్యత తీసుకుంటానని తెలిపారు. కావలి నియోజకవర్గంలో భారీ పరిశ్రమల ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని, యువతకు భారీగా ఉద్యోగాలు లభించనున్నాయని తెలిపారు. ఎంఎల్ఎగా గెలిపించి సేవ చేసే అవకాశం కల్పించిన ప్రజల రుణం తీర్చుకుంటానని, కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతానన్నారు. కార్యక్రమంలో కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, టిడిపి రాష్ట్ర బిసిసెల్ అధికార ప్రతినిధి ఉప్పుటూరు బాల గురుస్వామి, బొట్టిగుంట శ్రీహరి నాయుడు, పులిమి విజయభాస్కర్‌రెడ్డి, పులిమి రామిరెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దీపం పథకం ప్రారంభం

ప్రజాశక్తి-కలిగిరి : ఆడపడుచులు ఉచిత గ్యాస్ అందుకోండి, అక్క చెల్లెమ్మల కోసం చంద్రన్న సూపర్ సిక్స్ దీపం పథకం ఇంటి ముంగిటికి వచ్చిందని ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి పేర్కొన్నారు. ఉదయగిరి నియోజకవర్గం కలిగిరి తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు దీపం పథకాన్ని మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, జిల్లా మాజీ చైర్మన్ పొన్నుబోయిన చెంచల బాబు యాదవ్, కలిగిరి ఎంపీపీ మెట్టుకూరి శిరీష, మండల కన్వీనర్ బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య, ముఖ్య నేతల ఆధ్వర్యంలో దీపం పథకాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో బొల్లినేని రామారావు చీమల తాతయ్య కలిగిరి మండల జనసేన అధ్యక్షుడు బండారు లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడు కోసూరు సురేష్, పూసాల వెంగయ్య నాయుడు, కాకు మహేష్, సిహెచ్ సుబ్బారెడ్డి, స్వర్ణ కొండయ్య, కొప్పోలు కొండలరావు, తహశీల్దార్ చొప్ప రవీంద్రబాబు, ఎంపీడీఓ ప్రత్యూష నాయకులు పాల్గొన్నారు.

భోజన ప్యాకెట్లు వితరణ

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం నివాసులు కోట.తిరుపతమ్మ వారి తండ్రి గునుపాటి.రాధాకృష్ణారెడ్డి జ్ఞాపకార్థంగా సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ద్వారా శనివారం బుడంగుంట కాలనీలోని పేదలకు భోజన ప్యాకెట్లు వితరణ చేయించారు. ఈ సందర్భంగా సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ తమ ద్వారా పేద పేదలకు భోజనం ప్యాకెట్లు వితరణ చేయించిన కోట.తిరుపతమ్మకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి శనివారం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. వివిధ వ్యాధులతో పలు ఆసుపత్రిలలో చికిత్స పొంది, ఎంఎల్ఎను సహాయం కోరిన 22 మందికి అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వైద్యానికి పెద్దపీట వేస్తున్నారని ఎంఎల్ఎ తెలిపారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం ఎస్‌విపాలెం పంచాయతీ చెందిన రాజు రవి కి కావలి ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి రెడ్డి శనివారం సిఎం రిలీఫ్ ఫండ్ రూ.95600 చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, కృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌విపాలెం గ్రామస్తులు తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

ప్రసన్నను కలిసిన నాయకులు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన మాజీ ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిని ఈ సందర్భంగా పలువురు నేతలు శనివారం నెల్లూరులోని ఆయన నివాసంలో కలిశారు. బుచ్చిరెడ్డిపాలెం మండల అధ్యక్షులు చెర్లో సతీష్ రెడ్డి, కాగులపాడు గ్రామానికి చెందిన బిల్లా వినోద్ కుమార్, ఎరజాల శీను, మూగ వెంకట రమణయ్య నెల్లూరులోని ప్రసన్నకుమార్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

బిల్లులను తప్పనిసరిగా తీసుకోవాలి

ప్రజాశక్తి-కొడవలూరు : ఎరువులు పురుగు మందులు విత్తనాలు రైతులు కొనుగోలు చేసే తప్పడు బిల్లులు తప్పనిసరిగా తీసుకోవాలని ఆత్మకూరు ఎడిఎ దేవసేన తెలిపారు. ఆమె శనివారం మండలంలోని ఎరువులు, పురుగు మందులు, విత్తనాల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు కొనుగోలు చేసిన విత్తనాలను మొలక కట్టి నారు పోసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆమె దుకాణాల్లోని రిజిస్టర్లను నిల్వ స్టాకును పరిశీలించారు. షాపుల వద్ద ధరల పట్టికి బోర్డును ఉంచాలని దుకాణదారులకు సూచించారు. ఆమె వెంట మండల వ్యవసాయ అధికారిని సిహెచ్ శ్రీలక్ష్మి, అగ్రికల్చర్ అసిస్టెంట్లు డి.శ్రీ శివజ్ఞాన, మహేష్‌లున్నారు.

వెంకయ్య స్వామికి పూజలు

ప్రజాశక్తి-విడవలూరు : విడవలూరు పశు వైద్యశాల ఆవరణం గుడ్లూరు శ్రీనివాసులు నివాసంలో వెంకయ్య స్వామి విగ్రహానికి శనివారం పూజలు నిర్వహించారు. స్వామివారికి ఉదయం అభిషేకం,పూలంగి సేవ కార్యక్రమాలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం, భక్త భజన మండలి వారిచే భక్తి గీతాలు ఆలపించారు. కార్యక్రమాలకు ఉభయకర్తలుగా ఆలయ వ్యవస్థాపకులు వ్యవహరించారు.

‘ఉపాధి’ పనులు కూలీలతోనే చేయించాలి

ప్రజాశక్తి-నెల్లూరు

ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పీడీని కలిసి ఉపాధి హామీ పనులను ఉపాధి హామీ కూలీలతోనే చేయించాలని యంత్రాలతో చేయించొద్దని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్య.కా.సం. జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్నటువంటి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను నిబంధనలు అతిక్రమించి గ్రామంలోని పెత్తందారులు ఉపాధి సిబ్బందిని బెదిరించి కూలీలు చేత చేయించాల్సిన పనులను యంత్రాలను పెట్టి చేయిస్తున్నారన్నారు. 60 శాతం పనులను కూలీల చేత 40శాతం పనులను మెటీరియల్

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కాంపోనెంట్ పేరుపై ఎక్కడైనా అవసరం ఉన్న సమయంలోనే యంత్రాలను వాడాలన్నారు. మిగిలిన సందర్భాల్లో యంత్రాలు వాడకూడదన్నారు. గ్రామాల్లో పంట కాలువలు పూడిక రోడ్డు, పక్క చెట్ల తొలగింపు, మట్టి గుంటలు లాంటివి కూలీలు చేసే పనులను కూడా 40 శాతం మెటీరియల్ కంపోనెంట్ ఉంది కదా అని యంత్రాలతో చేయిస్తున్నారని తెలిపారు.ఇది బాధాకరమన్నారు. గ్రామాల్లో కూలీలకు ఉపాధి హామీ పనులు 40 రోజులు కూడా ఎక్కడా పూర్తికాలేదన్నారు. వందరోజులు పని కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్న కూలీలు చేసే పనులను యంత్రాల చేత చేయించడం బాధాకరమన్నారు. గ్రామంలో ఉన్నటువంటి అధికార పార్టీ నాయకులు మాట్లాడటం బాధాకరం వెంటనే ఉపాధి హామీ అధికారులు స్పందించి కూలీలకు పని కల్పించాలని ఉపాధి హామీ పనుల్లో యంత్రాల ప్రాధాన్యతను తగ్గించాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు దేవదానం, తదితరులు పాల్గొన్నారు.

దాతృత్వం చాటిన పూర్వ విద్యార్థులు

ప్రజాశక్తి-ఉదయగిరి

దాతృత్వం చాటిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గండిపాలెం పూర్వ విద్యార్థులకు ఎంఇఒ సెట్ మస్తాన్‌వలీ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గండిపాలెం మెయిన్ శిథిలావస్థలో ఉండడంతో వేరే అద్దె భవనంలోకి మార్చబడిందన్నారు. అందులో భాగంగా మండల విద్యాశాఖ అధికారి పూర్వ విద్యార్థులైన రెడ్డి బత్తిన ఉమా సాయిరాం మిత్ర బృందం, గండిపాలెం యూత్ వారి ఆధ్వర్యంలో పాఠశాల అద్దె భవనంకు నెలవారి బాడుగ రూ.3వేలు ప్రతినెలా తామే ఇస్తామని గండిపాలెం మెయిన్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షాహీదా అక్తర్‌కు అందించడం సంతోషదాయకమన్నారు.

దాతృత్వం చేస్తున్న పూర్వ విద్యార్థులు

పాఠశాల అద్దె భవనంలో ఉన్నంత కాలం నెలవారి అద్దె రూ.3వేలు రెడ్డి బత్తిన ఉమా సాయిరాం మిత్ర బృందం తామే అందిస్తామని చెప్పడంతో ఎంఇఒ షేక్ మస్తాన్ వలీ వారిని అభినందించారు.

పీజీ కళాశాలలో జాబ్‌మేళా

ప్రజాశక్తి-కావలి

ఎపి స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎంప్లాయిమెంట్ ఆఫీసు, సీడాప్ సంయుక్తంగా 5వ తేదిన కావలి విక్రమ సింహపురి యూనివర్సిటీ పీజీ కాలేజీలో సెంటర్ ఉదయం 9 గంటల నుంచి జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ జాబ్‌మేళాలో ఎస్.ఎస్. ఇన్‌స్ట్రుమెంట్ ప్రయివేట్ లిమిటెడ్, మెడ్‌ప్లెస్, వీల్స్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్, డైకిన్, బ్లూస్టార్ క్లిమేటెక్ కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించి, ఉద్యోగాలు కల్పింస్తారన్నారు. కావున నిరుద్యోగ యువత ఈ జాబ్‌మేళాలో పాల్గొని ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎ.పి.ఎస్.డి.సి. జిల్లా స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ అబ్దుల్ ఖాయ్యుం, జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ వినయ్ కుమార్, విక్రమ సింహపురి యూనివర్సిటీ పీజీ కాలేజీ ప్రిన్సిపాల్ తెలియజేశారు. మరిన్ని వివరాలకు ఫోన్ 6301543185, 7286822789 నెంబర్‌లను సంప్రదించాలన్నారు.

అంగన్‌వాడీ స్కూల్లో పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-కావలి

కావలి మున్సిపాలిటీ 17వ వార్డులో టిడిపి నాయకుడు మార్పుడి బాల అంకయ్య మనవడు గౌతం పుట్టినరోజు వేడుకలు బుడగుంట అంగన్‌వాడీ ప్రీప్రైమరీ స్కూల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి పిల్లల సమక్షంలో కేక్ కట్ చేశారు. చిన్నారులకు దుస్తులు, ఫ్రూట్స్, చాక్లెట్స్, అందజేశారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులతో ఎంఎల్ఎ కొంతసేపు సరదాగా గడిపారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్లపల్లిలో రెవెన్యూ సదస్సు

ప్రజాశక్తి-విడవలూరు

మండల పరిధిలోని పార్లపల్లిలో శనివారం తహశీల్దార్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. గ్రామంలో రీ సర్వే జరిగినప్పుడు ఎక్కడైనా ఎటువంటి అవకతవకలు జరిగిన వాటిపై రైతులు అర్జీలు ఇవ్వడంతో అధికారులు వాటిని స్వీకరించి సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు. ఎక్కడైనా ఎటువంటి సమస్యలున్నా తమ సమస్యను అర్జీ రూపంలో అధికారులకు ఇవ్వాలని సర్పంచ్ రావిశెట్టి స్వాతి తెలిపారు కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, గ్రామ ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోరాట యోధుడు కాల్తిరెడ్డి రమణయ్య

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

వ్యవసాయ కార్మిక సంఘం మాజీ నాయకులు కీర్తిశేషులు కాల్తిరెడ్డి రమణయ్య పోరాట యోధుడని వ్యవసాయ కార్మిక సంఘం మాజీ జిల్లా కార్యదర్శి నెల్లూరు యాదగిరి పేర్కొన్నారు. మండలంలోని మల్లికార్జునపురంలో శనివారం వ్యవసాయ కార్మిక సంఘం మాజీ నాయకులు కాల్తీరెడ్డి రమణయ్య వర్ధంతి కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. సిపిఎం నాయకులు వెంకయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా యాదగిరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ రమణయ్య పోరాటపటిమ గల నాయకుడిగా జిల్లాలో గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. నిరుపేదల అభ్యున్నతికి రమణయ్య చేసిన కృషి అమోఘమని తెలిపారు. రైతు కూలీ పోరాటాలకు రమణయ్య ఊపిరి పోశారని చెప్పారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఆలూరు తిరిపాల్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం రమణయ్య చేసిన కృషి అమోఘం అన్నారు.

నివాళులర్పిస్తున్న నాయకులు

రమణయ్యతో కలిసి ఆయన సతీమణి రమణమ్మ ఎన్నో పోరాటాల్లో పాల్గొన్నారని తెలిపారు. రమణయ్య చిత్ర పటానికి పూల మాలలేసి నివాళులర్పించారు. నిరుపేదలకు అల్పా హారాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాల్తిరెడ్డి రమణమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శ్రీపతి వెంకయ్య, సిపిఎం మండల కమిటీ సభ్యులు బండి శౌరి, పచ్చ మధు, రాజేష్, బల్లి ఏడుకొండలు, పాల్గొన్నారు.

కిచెన్ గార్డెన్లు ఏర్పాటు చేసుకోవాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

ప్రతి పాఠశాలలో కిచెన్ గార్డెన్లు ఏర్పాటు చేసుకోవాలని ఎంఇఒ-2 తోట శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల వెంకటరావుపల్లి, ప్రాథమిక పాఠశాల గంగిరెడ్డిపల్లి పాఠశాలలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ఎఫ్ఎ-1 మార్కులను, అపార్ ఐడీలను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ప్రధానోపాధ్యాయులకు తెలిపారు. వెంకట్రావుపల్లి పాఠశాలలో ఏర్పాటు చేసిన కిచెన్ గార్డెన్ చూసి ప్రధానోపాధ్యాయులు ఎం.బలరామయ్యను, ఉపాధ్యాయులను అభినందిస్తూ ఖాళీ ప్రదేశాలు ఉండే ప్రతి పాఠశాలలలో ఈ విధంగా కిచెన్ గార్డెన్స్ ఏర్పాటు చేసుకోవాలని మన బడి మన భవిష్యత్ పనులను పరిశీలిస్తూ నిధులు విడుదల అయిన

పరిశీలిస్తున్న ఎంఇఒ తోట శ్రీనివాసులు

వెంటనే త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. అనంతరం పాఠశాలలోని అన్ని రికార్డులను పరిశీలించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తూ వారి తరగతి స్థాయి కంటే సామర్థ్యాలు మిన్నగా ఉన్నవని ఉపాధ్యాయులను, ప్రధానోపాధ్యాయులను అభినందించారు. గంగిరెడ్డిపల్లి పాఠశాలలో మధ్యాహ్న భోజనము, అన్ని రికార్డులను పరిశీలించారు.

మంత్రి లోకేష్‌కు వీడ్కోలు

ప్రజాశక్తి-ఉదయగిరి

అమెరికాలోని న్యూయార్క్ విమానాశ్రయంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్‌కు శాసనసభ్యులు కాకర్ల సురేష శనివారం వీడ్కోలు పలికారు. గత 25న అమెరికా పర్యటనకు వెళ్లిన మంత్రి నారా లోకేష్ వారం రోజుల పర్యటన విజయవంతమైందని ఎంఎల్ఎ తెలిపారు. వివిధ కార్యక్రమాలతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విదేశీ సంస్థలను పెట్టుబడులు పెట్టేందుకు పరిశ్రమలను ఆహ్వానించారన్నారు. అనంతరం టిడిపి వ్యవస్థాపకులు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహ ఆవిష్కరణ తదితర ఏర్పాట్లను పరిశీలించిన ఎంఎల్ఎ కాకర్ల సురేష్‌ను మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా అభినందించారు.

పేకాట రాయుళ్లు అరెస్టు

ప్రజాశక్తి-దగదర్తి

మండలంలోని శ్రీరామపురం మజీరా అయినా ఉప్పలపాడు గ్రామాల మధ్యలో పేకాట నిర్వహిస్తున్నారన్న సమాచారంతో దగదర్తి పోలీసులు దాడి చేశారు. శనివారం సాయంత్రం జరిగిన ఈ సంఘటనలో ఏడుగురు వ్యక్తులు అదుపులోకి తీసుకొని పరిణిల రూ.12,200 నగదును స్వాధీనం చేసుకున్నట్లు దగదర్తి ఎస్ఐ జంపానికుమార్ తెలిపారు. దగదర్తి మండలంలో ఎక్కడైనా జూదం, కోడిపందేల నిర్వహణ, సారా తయారీ అమ్మకాలు, అసాంఘిక కార్యకలాపాలు జరుగుతుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. సమాచారం అందించిన వారి పేర్లు రహస్యంగానే ఉంచుతామని తెలిపారు. పేకాట శిబిరంలో పట్టుబడిన వారిని మరియు స్వాధీనం చేసుకున్న నగదును కోర్టుకు హాజరు పడుతున్నట్లు ఎస్ఐ జంపాని కుమార్ తెలిపారు. ఈ దాడులలో ఎఎస్ఐ వెంగయ్య, ట్రైన్ కానిస్టేబుల్ వెంకటకృష్ణ, కానిస్టేబుళ్లు రమణ, రఫీ, ప్రసాద్ పాల్గొన్నారు.

మూడు టిప్పర్లు సీజ్

ప్రజాశక్తి-ఉలవపాడు

మండలంలోని రాజుపాలెం అడ్డరోడ్డు వద్ద ఇసుక అక్రమ రవాణా చేస్తున్న మూడు టిప్పర్లు సీజ్ చేసినట్లు జిల్లా మైనింగ్ రెవెన్యూ అధికారి కె. సురేష్ కుమార్ తెలిపారు. శనివారం ఉలవపాడు పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్లను గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. పెన్నా నది భూముల నుంచి అధికారుల వద్ద ఎటువంటి అనుమతుల్లేకుండా ఒంగోలు వైపుగా టిప్పర్ల ద్వారా అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుక అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

‘ఉల్లాస్’పై అవగాహన

ప్రజాశక్తి-ఉదయగిరి

అక్షరాస్యత పెంపొందించేందుకు మండలస్థాయి ఉల్లాస్ కార్యక్రమంపై వెలుగు ఎపిఎం ఖాజారంతుల్లా అవగాహన కల్పించారు. శనివారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో ఎంపిడిఒ అప్పాజీ అధ్యక్షతన సమావేశాన్ని ప్రారంభించారు. అనంతరం సచివాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు వెలుగు విఒఎల వారు అవగాహన కల్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమం సెంట్రల్ గవర్నమెంట్ స్కీమ్ అన్ని జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా వ్యవహరిస్తారని మండల స్థాయిలో ఎంపిడిఒ కన్వీనర్‌గా విద్యాశాఖ అధికారి శిశు సంక్షేమశాఖ అధికారి వెలుగు ఎపిఎం శాఖ సిబ్బంది మెంబర్‌లుగా ఇతర శాఖ నుండి ఒక సూపర్‌వైజర్‌గా ఈ ఐదుగురితో ఈ కమిటీ నిర్వహిస్తామన్నారు. ప్రస్తుతం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా మొత్తం 20వేల మందిని ఎంపిక చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అక్షరాస్యత శాతం తక్కువగా ఉండడంతో పొదుపు సంఘాలలో ఉండి నిరక్ష్యరాసులుగా ఉన్న వారిని అక్షరాసులుగా చేసేందుకు ఈ కార్యక్రమాన్ని 6నెలల పాటు మొదటగా ప్రారంభిస్తున్నామన్నారు. అనంతరం విద్యా వనరుల అధికారి ఎంఇఒ-2 తోట శ్రీనివాసులు అక్షరాస్యతలో వాలంటరీలు వ్యవహరించాల్సిన తీరును మెళకువలను వివరించారు. కార్యక్రమంలో శిశు సంక్షేమ శాఖ అధికారి ఇన్‌ఛార్జి సిడిపిఒ తేజశ్విని, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, వెలుగు సిసిలు, విఒఎలు, అంగన్‌వాడీలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండల పరిషత్ కార్యాలయంలో వెలుగు ఎ.పి.ఎం. సుధాకర్ ఆధ్వర్యంలో వెలుగు సిబ్బం దికి ఉల్లాస్ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిడిఒ వేణు గోపాల్ హాజర య్యారు. ఈ సందర్భంగా ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా వి.ఒ.ఎ.లు గ్రామాల్లో 15 సంవత్సరాలు పైబడి యాభై ఏళ్ల లోపు నిరక్షరాస్యులను గుర్తించి సాయంత్రం 6 గంటల నుంచి అంగన్‌వాడీ కేంద్రాల్లో వయోజనులకు అక్షరజ్ఞానం బోధిస్తున్నట్లు ఎంపిడిఒ తెలిపారు. ప్రతిఒక్కరూ వేలిముద్రలు మాని సంతకాలు నేర్చేలా విద్యను అందించాలన్నారు. బ్యాంకులు ద్వారా అందించే సేవలపై కళాజాత ద్వారా అవగాహన కల్పించారు. సిసిలు జానకమ్మ, హబీబ్, లాజర్, చిన్న అప్పన్న, ప్రమీల, అకౌంటెంట్ సైదా భాను, వి.ఒ.ఎ.లు ఆర్థిక అక్షరాస్యత కేంద్రాల కౌన్సిలర్లు శశికుమార్, హరీష్, రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : నిరక్షరాసులైన కొంతమంది పొదుపు మహిళల జీవితాలలో అక్షర జ్ఞానం పెంపొందించేందుకు కృషి చేయాలని ఎంపిడిఒ శ్రీహరి ఆదేశించారు. ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా ఎంపికైన వాలంటీర్ల కు శనివారం మండల వెలుగు కార్యాలయంలో ప్రత్యేక శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. కార్యక్రమాల్లో భాగంగా ఎంపిడిఒ వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎపిఎం సుధీర్, ఎంపిడిఒ దిలీప్‌కుమార్, సిసిలు పలువురు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఇఒ చలపతిరావు

వయోజన విద్యను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

త్వరలో అంగన్‌వాడీ కేంద్రాలలో ప్రారంభించే వయోజన విద్యా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఆత్మకూరు ఎంఇఒ -2 చలపతిరావు అన్నారు. శనివారం కార్యాలయంలో వయోజన విద్యపై అంగన్‌వాడీ కార్యకర్తలకు ఆమె అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంఇఒ-2 చలపతిరావు మాట్లాడుతూ నిరక్షరాసులను అక్షరాసులుగా మార్చడమే తమ ధ్యేయమని, ఇందుకోసం నిరక్ష్యరాసులుగా ఉన్న మహిళలకు చదువులు నేర్పిస్తున్నట్లు ఆమె తెలిపారు. చదువు లేని మహిళలు సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకు అంగన్‌వాడీ కేంద్రాలకు రావాలని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్, సిడిపిఒ పి.సునీలత, ఏరియా కోఆర్డినేటర్ రత్నమ్మ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కేశవ నారాయణమ్మ, తదితరులున్నారు.

రిజిస్ట్రేషన్ పట్టాల కోసం నిరసనలకు సిపిఎం శ్రీకారం

ప్రజాశక్తి-నెల్లూరు

వెంకటేశ్వరపురం ప్రాంతంలోని 53, 54 డివిజన్ పరిధిలో దాదాపుగా 60యేళ్ళ నుంచి నివాసాలు ఏర్పాటు చేసుకొని అనేక నిరుపేద కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. కార్పొరేషన్‌కు ఇంటి పన్ను, తాగునీటి పన్ను ఇలా రకరకాల పన్నులు చెల్లిస్తున్నారు. అయితే ఆ నిరుపేదలకు ఆర్థిక ఇబ్బందులు ఎర్పడిన సమయంలో తమ నివాస స్థలం తనకా పెట్టుకొని రుణాలు తీసుకొనేందుకు అవకాశం ఉండటం లేదు. ఈ కారణంతో ప్రయివేట్ వ్యక్తుల వద్ద నుంచి విధి లేని పరిస్థితుల్లో భారీగా వడ్డీలు చెల్లించుటకు అంగీకరించి రుణాలు తీసుకుంటున్నారు. తీసుకున్న రుణం తీర్చేందుకు అర్థాకలితో జీవనం సాగించాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ప్రచారం చేసే ప్రతీసారి తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రిజిస్ట్రేషన్ పట్టాలను అందిస్తామని ఆర్భాటంగా హామీలు ఇస్తున్నారు. ఎన్నికల పూర్తి అధికారంలోకి వచ్చిన తరువాత ఏ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు ఆ సమస్య పరిష్కరించే దిశగా అడుగులు వేసిన పాపాన పోలేదు. ఈ నేపథ్యంలో ఆ ప్రాంతంలో రిజిస్ట్రేషన్ పట్టాలు లేని ఇంటి స్థలాలకు రిజిస్ట్రేషన్ పట్టాలు అందజేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టేందుకు సిపిఎం శ్రేణులు సిద్ధమవుతున్నారు. ఈ కార్యక్రమం ఆ ప్రాంత సిపిఎం శ్రేణులు ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేసి నిరసన కార్యక్రమంలో పాల్గొని సమస్యకు పరిష్కారించుకోవాలని పిలుపునిస్తున్నారు. సిపిఎం రూరల్ 4వ మహాసభలు విజయవంతం చేయాలంటూ సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు ప్రచార కార్యక్రమాలు నిర్వహించడంలో తలమునకలయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఎన్నికల ప్రచారంలో తాము అధికారంలోకి వస్తే విద్యుత్తు ఛార్జీలు పెంచే ప్రసక్తే లేదని, తమను నమ్మి ఓట్లు వేసి అధికారం కట్టబెట్టిలని ఓటర్లను ప్రలోభాలకు గురిచేశాయి. ఎన్నికలు పూర్తి అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు సమయం పూర్తి అయ్యే సరికి ట్రూ అప్‌ఛార్జీల పేరుతో ప్రజలకు ఆర్థిక భారాలు మోపేందుకు నిర్ణయం తీసుకుంది. ఈ చర్యలను తక్షణమే నిలిపి వేయాలని రూరల్ మండలం సిపిఎం శాఖ సభ్యులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ప్రతేడాది లాగానే ఈ సంవత్సరం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్‌ఫేర్ పోటీలు దిగ్విజయంగా పూర్తి చేశారు.

వీక్షణం

మేకపాటి గౌతమ్‌రెడ్డికి నివాళులు

కేక్ కట్‌చేస్తున్న మాజీ ఎంపి రాజమోహన్‌రెడ్డి

ప్రజాశక్తి-మర్రిపాడు

దివంగత మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి జయంతిని పురస్కరించుకుని బ్రాహ్మణపల్లిలోని మేకపాటి నివాసంలో కుటుంబ సభ్యులు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల నుంచే కాక జిల్లా నలుమూలల నుంచి వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మేకపాటి అభిమానులు పాల్గొని గౌతమ్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్ రెడ్డి, ఆత్మకూరు మాజీ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి, ఉదయగరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి కేక్ కట్ చేసి కార్యకర్తలకు, అభిమానులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కార్యకర్తలు జోహార్‌లు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దివంగత మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని, ప్రజల అభిమానాన్ని చూరగొన్న ఆయన మరుపురాని నేతగా నిలిచిపోయారన్నారు. రాజకీయాల్లో హుందాగా నిలిచిన ఆయన రాజమోహన్ రెడ్డికి ధీటుగా గౌతమ్ రెడ్డి ఉండేవారన్న విషయాన్ని గుర్తు చేసుకున్నారు. రానున్న రోజుల్లో గౌతమ్‌రెడ్డి ఆశయాల కోసం అహర్నిశలు కృషి చేస్తామని, ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రజలకు అవసరమైన అభివృద్ధికి తమవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు దివంగత మంత్రి గౌతమ్ రెడ్డితో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

ఆత్మకూరు నాయకులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ప్రజాక్షేత్రంలో ప్రజలకు అందించిన సేవలతో ప్రతి నాయకుడు వారికి గుర్తిండిపోతారని, అయితే తమ మేకపాటి గౌతమ్‌రెడ్డి ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుని ప్రతిఒక్కరీ ప్రేమాభిమానాలకు పాత్రుడై అందరి మదిలో చెదరని జ్ఞాపకంగా నిలిచిపోయారని మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్ రెడ్డి అన్నారు. దివంగత మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి జయంతిని పురస్కరించుకుని మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లిలోని మేకపాటి నివాసంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు దివంగత మంత్రి గౌతమ్ రెడ్డితో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, జడ్పిటిసి పెమ్మసాని ప్రసన్నలక్ష్మి, తూమాటి విజయభాస్కర్ రెడ్డి, పర్వీన్, కౌన్సిలర్లు మహబూబ్ బాషా, కామాక్షయ్య నాయుడు, నోటి వినయ్‌కుమార్ రెడ్డి, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


చేజర్ల నాయకులు

ప్రజాశక్తి-చేజర్ల : మాజీ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి జయంతి సందర్భంగా శనివారం చేజర్ల మండలం వైసిపి నాయకులు బ్రాహ్మణపల్లికి వెళ్లి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపిపి తోమాటి విజయభాస్కర్ రెడ్డి, మండల నాయకులు నోటి సుందర రామిరెడ్డి, మండల మహిళా నాయకురాలు పంచేటి కృష్ణవేణి, మండల నాయకులు పాల్గొన్నారు.